ముమ్మరంగా ఉపాధి పనులు

- పెరుగుతున్న కూలీల సంఖ్య
- అమృత్ సరోవర్ (కుంటల నిర్మాణం)పై ప్రత్యేక దృష్టి
- పనుల్లో అక్రమాలు జరగకుండా రోజువారీగా కూలీల ఫొటో అప్‌లోడ్

పెన్‌పహాడ్ : వేసవిలో వ్యవసాయ పనులు ముగిసిన అనంతరం పల్లెల్లో పనులు లేక రైతులు, కూలీలు పట్టణాలకు వలస వెళ్లేవారు. ఈ వలసలను నివారించడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని తీసుకొచ్చింది. దీంతో గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గాయి. ప్రతి ఏడాది ఫిబ్రవరి నుంచి వర్షాకాలం ప్రారంభం అయ్యే వరకు ఉపాధి పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం అన్ని పంచాయతీల్లో ఉపాధి పనులు ముమ్మరంగా చేపట్టారు. అధికారులు ప్రధానంగా అమృత్ సరోవర్ (కుంటల నిర్మాణం)పై ప్రత్యేక దృష్టి సారించారు.

మండలంలో 12,361జాబ్‌కార్డులు..

మండలంలో సుమారు 12,361జాబ్‌కార్డులు ఉండగా 26,423వేల మంది వరకు కూలీలు ఉన్నారు. అందులో పనులకు వచ్చే వారు సుమారు 24వేల మంది ఉన్నారు. ఇప్పటికే కూలీలకు పనులు లేకపోవడంతో మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం 1877మంది పనులు వినియోగించుకుంటున్నట్లు ఈజీఎస్ అధికారులు తెలిపారు.



లింగాలలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

పనిప్రదేశంలో ఫొటో..

ఉపాధిహామీ పథకంలో భాగంగా పనికి వచ్చే కూలీల గ్రూప్ ఫొటోను పనిప్రదేశంలో తీసి అధికారులు ఆన్‌లైన్‌లో రోజువారీగా అప్‌లోడ్ చేస్తున్నారు. పని ప్రారంభమైన నాలుగు గంటల తర్వాత మరో ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తున్నారు. ఉపాధి హామీ పనుల్లో పనులకు వెళ్లకుండానే కొందరు అక్రమార్కులు వేతనాలు పొందినట్లు పలుమార్లు నిర్వహించిన సామాజిక తనిఖీల్లో తేలడంతో దీంతో ఉపాధిహామీ పనుల్లో అవినీతి జరగకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుని అమలుచేస్తోంది. ఇందులో భాగంగా పని ప్రదేశంలో ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం గ్రామాల్లో ఈ విధానంతో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.

ఆధార్ లింక్...

ప్రభుత్వం ఉపాధిహామీ కూలీల జాబ్‌కార్డుకు, బ్యాంక్ ఖాతాలకు ఆధార్‌లింక్ తప్పనిసరి చేసింది. ఆధార్ లింకైన ఖాతాల్లో వేతనాలు త్వరగా జమకానున్నాయి. జాబ్‌కార్డు, ఆధార్ లింకు చేయించుకుంటే పెండింగ్‌లో ఉన్న కూలీల డబ్బులు సకాలంలో ఖాతాల్లో జమకానున్నాయి.

వేసవిలో ఉపాధి దొరుకుతుంది

ప్రస్తుతం వ్యవసాయ పనులు ముగిశాయి. పనులు లేక ఖాళీగా ఉంటున్న మాలాంటి కూలీలకు వేసవిలో ఉపాధిహామీ పథకం ద్వారా పని దొరుకుతుంది. పనులు చేసే చోట కూలీలకు కనీస వసతులు కల్పించాలి.



- శాంతకుమారి, ఉపాధి కూలీ, లింగాల

ఆధార్ లింక్ తప్పనిసరి

జాబ్‌కార్డు ఉన్న వారందరూ ఆధార్ లింక్ తప్పనిసరిగా చేసుకోవాలి. లింక్ చేసుకోవాలని గ్రామాల్లో కూలీలకు అవగాహన కల్పిస్తున్నాం. లింక్ చేయించని వారి పేమెంట్‌లో జాప్యం జరుగుతుంది. ఎండలు ఎక్కువవుతున్నందున కూలీలు ఉదయాన్నే పనులకు వెళ్లాలి.



- రవి, ఏపీఓ

క్లుప్తంగా

పనులు పూర్తి చేయాలి

సూర్యాపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా పూర్తి కాని మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, ఎంఈఓ శైలజ అన్నారు. మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని యండ్లపల్లి, రామారం, యర్కారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగున్న పనులను శనివారం వారు పరిశీలించారు.

పాఠశాల తనిఖీ



పాఠశాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్

సూర్యాపేటటౌన్ : ప్రభుత్వ ఉన్నత పాఠశాల నంబర్–2ను కలెక్టర్ ఎస్.వెంకట్రావు శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న అదనపు తరగతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మన ఊరు – మన బడి కార్యక్రమం కింద కొనసాగుతున్న పనులను పరిశీలించి పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పనులు మందకొడిగా సాగడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.

కొనసాగిన అధ్యయనోత్సవాలు

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు కొనసాగాయి. శనివారం ఉదయం, సాయంత్రం ప్రబంధ సేవా కాలం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వరదాచార్యులు, రఘువరన్ ఆచార్యులు, రాఘవచార్యులు, రామానుజచార్యులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం సామాన్యులకు వరం

నూతనకల్ : సమాచార హక్కు చట్టం సామాన్యులకు వరం లాంటిదని సమాచార హక్కు రక్షణ చట్టం మండల అధ్యక్షుడు నాయక పరమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సామాన్యులకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు చట్టాల్లో జరుగుతున్న అవినీతి కార్యక్రమాలను ప్రశ్నించడం కోసం 2005 అక్టోబర్ 12న సమాచార హక్కు చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసినట్లు తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం సభ్యులు తన్నీరు శ్రీరాములు, వేల్పుల చంద్రయ్య, నకిరేకంటి వెంకన్న, నాయకపు శ్రీకాంత్, భిక్షం, సైదులు, వీరయ్య పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్



మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని ఏనుబాముల పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి విద్యార్థులకు పోలింగ్ విధానంపై అవగాహన కల్పించారు. ప్రిసైడింగ్ అధికారిగా టి.స్పందన, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారిగా సాయిచరణ్, పోలింగ్ ఆఫీసర్‌గా శిరీష, సాయిసుధ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, సర్పంచ్ షేక్ మీరా, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

తుంగతుర్తి : మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన కోరుకుప్పల లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శనివారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుండగాని రాములు, మాజీ సర్పంచ్‌లు గడ్డం ఉప్పలయ్య, ఆకారపు సైదులు, జయచంద్రారెడ్డి, యాకునాయక్, ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గంలోని ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైస్ మిల్లర్లు కుంభకోణానికి పాల్పడ్డారని, వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు. ధాన్యం కుంభకోణానికి ప్రధాన కారణమైన రైస్ మిల్లును వెంటనే సీజ్ చేసి, పీడీయాక్ట్ కింద కేసు నమో దు చేయాలని డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడ్డ సొమ్మును రికవరీ చేయాలన్నారు. మిల్లర్లు రైతుల నుంచి తరుగుపేరుతో బస్తాకు ఐదు, నుంచి ఆరు కేజీల వడ్లను వసూలు చేశారని అన్నారు. అధికార పార్టీ నాయకుల అండంతోనే సంతోష్ రైస్ ఇండస్ట్రీస్ యజమాని ధాన్యం కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆయనతో పాటు బీజేపీ నాయకులు గాజుల మహేందర్, కత్తుల నరేష్, ఉప్పుల లింగయ్య, రమేష్, నాగరాజు, మధు, సందీప్, నగేష్, లక్ష్మణ్ ఉన్నారు.

పేదల సమస్యలు విస్మరించిన బీఆర్ఎస్, బీజేపీ

చివ్వెంల : పేద ప్రజల సమస్యలను బీఆర్ఎస్, బీజేపీ పూర్తిగా విస్మరించాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని లక్ష్మణ్ నాయక్ తండా, వట్టిఖమ్మంపహాడ్ గ్రామాల్లో శనివారం పాదయాత్ర నిర్వహించి మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2లక్షలు రైతు రుణమాఫీ చేస్తామన్నారు. అదే విధంగా పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని తెలిపారు. మంత్రి జగదీష్ రెడ్డి పాలనలో సూర్యాపేట నియోజకవర్గంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణారెడ్డి, ఫారుఖ్, వెలుగు వెంకన్న, గోదాల రంగారెడ్డి, షఫీఉల్లా, గండికోట లక్ష్మయ్య, కొండ వెంకన్న, మట్టపల్లి మధు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పటేల్ రమేష్ రెడ్డి

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

తుంగతుర్తి : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 80 మంది విద్యార్థులకు శనివారం కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కొండగడ్పుల యాకయ్య, ఉపాధ్యాయులు భాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం వివిధ పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులకు టీపీసీసీ రాష్ట్ర నాయకుడు, తుంగతుర్తి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జ్ఞానసుందర్ పరీక్షా ప్యాడ్లు బహూకరించారు. అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్‌లో 120మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సయ్య, గురుమూర్తి, వీరయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు చెరుకు విజయ్, గైగుళ్ల శ్రీను, సంతోష్ పాల్గొన్నారు.

నూతనకల్ : దాతల సహకారాలను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతికి చెందిన 101మంది విద్యార్థులకు ప్యాడ్‌లు, పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రమ వెంచర్లను పరిశీలించిన డీపీఓ



అక్రమ వెంచర్లను పరిశీలిస్తున్న డీపీఓ

చివ్వెంల : మండల పరిధిలోని ఐలాపురం, ఎంజీనగర్ తండాల్లో అక్రమంగా వెలిసిన వెంచర్లను జిల్లా పంచాయతీరాజ్ అధికారి యాదయ్య పరిశీలించారు. గ్రామంలోని సర్వే నంబర్ 101లో 3 ఎకరాలు, సర్వే నంబర్ 95లో మూడు ఎకరాల భూమిలో గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా వెంచర్లు చేసి విక్రయాలు జరుపుతున్నట్లు తమకు ఫిర్యాదు వచ్చిందని పేర్కొన్నారు. రియల్ వ్యాపారులు నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం 10 శాతం భూమిని కేటాయించకుండా వెంచర్లు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతిలేని వెంచర్లలో హద్దురాళ్లు తొలగించి, గ్రామ పంచాయతీ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు వెంచర్లు చేసిన వారి నుంచి డబ్బులు తీసుకున్నట్లు ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. సర్పంచ్ అక్రమాలపై లిఖిత పూర్వక ఫిర్యాదు చేస్తే విచారణ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

జీజేఆర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

సూర్యాపేట రూరల్ : మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ వార్షిక అధ్యయన బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని జీజేఆర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఈ పోటీలను మునిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్యయాదవ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్‌లు ప్రారంభించారు. తొలిరోజు కోదాడ–నల్లగొండ జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహించారు. రెండు రోజులపాటు పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బచ్చలకూరి శ్రీనివాస్, జహీర్, దేవాలయ సమన్వయ కమిటీ సభ్యులు రాపర్తి మహేష్‌కుమార్, కొరివి సతీష్, పుష్ప, నాగరాజు, చిన్నమల్లయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలు అభినందనీయం

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని పిల్లలమర్రిలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. శనివారం జీజేఆర్ కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, దేవాలయ సమన్వయ కమిటీ సభ్యులు రాపర్తి మహేష్, కొరివి సతీష్, లొడంగి నాగరాజు, సట్టు పుష్ప, బంగారి చినమల్లయ్యలు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

హోరాహోరీగా పోటీలు..

పిల్లలమర్రి శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి జీజేఆర్ ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. శనివారం ఖమ్మం–నకిరేకల్, హుజూర్‌నగర్–నల్లగొండ, గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ కోదాడ–సూర్యాపేట, ఖమ్మం–హుజూర్‌నగర్, నల్లగొండ–నకిరేకల్, కోదాడ–సూర్యాపేట జట్ల మధ్య పోరు రసవత్తరంగా సాగింది. ఆదివారం రాత్రి జరిగే పోటీలతో సూపర్ లీగ్ టోర్నమెంట్ ముగియనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి నామా నరసింహారావు, పెటా టీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్, కార్యదర్శి ఐతగోని శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు సైదానాయక్, కోటి, యాదయ్య, రవి, కె. శ్రీనివాస్, లింగయ్య, గోవిందరెడ్డి, వెంకటేశ్వర్లు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



తుంగతుర్తి : తూర్పుగూడెంలో కల్వర్టు పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే

తుంగతుర్తి : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తూర్పుగూడెంలో రూ.30లక్షలతో నిర్మించిన కల్వర్టు, రూ.5లక్షలతో డ్రెయినేజీ, రూ.12.60లక్షలతో నిర్మించిన వైకుంఠధామం, రూ.15లక్షలతో సీసీరోడ్ల నిర్మాణాలకు శనివారం జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావుతో కలిసి శంకస్థాపన చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం పల్లెల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, వైకుంఠధామాలు, డంపింగ్‌యార్డులు, పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం తూర్పుగూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే, జెడ్పీచైర్‌పర్సన్‌ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ భీంసింగ్, డీఈఈ ప్రభాకర్, ఏఈఈలు నవకాంత్, ప్రభుకిరణ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, సర్పంచ్‌లు గుజ్జ పూలమ్మ, నల్లు రామచంద్రారెడ్డి, యాకునాయక్, ఎంపీటీసీలు వీరసోములు, కేతిరెడ్డి లత, వెంకన్న, పులుసు యాదగిరి, వెంకన్న, శ్రీను, దీప్లా, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలగిరి : విద్యార్థులు ఒత్తిడి, భయం లేకుండా పట్టుదలతో కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం తిరుమలగిరి, నాగారం మండలాల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా, భయపడకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, ఎంపీడీఓ ఉమేష్‌చారి, జిల్లా సెక్టోరియల్ అధికారి బి.జనార్దన్, విద్యాధికారులు శాంతయ్య, భాను, సబ్జెక్ట్ నిపుణులు మంగారెడ్డి, చారి, పవిత్ర, మూర్తి, సుధీర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : ఫాతిమా పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి

తిరుమలగిరి : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తుంగతుర్తి శాసన సభ్యుడు గాదరి కిశోర్‌కుమార్ కోరారు. శనివారం తిరుమలగిరిలోని ఫాతిమా ఇంగ్లిష్ మీడియం పాఠశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, చైర్మన్ సీహెచ్.బాలరాజు, కార్యదర్శి రాణి, ప్రిన్సిపాల్ భిక్షపతి గౌడ్, ఏఏఓ ఆంటోని తదితరులు పాల్గొన్నారు.


నిత్యావసర సరుకుల పంపిణీ

చివ్వెంల : సికింద్రాబాద్‌లోని శ్రీశ్రీశ్రీ మాతా అమృతానందమయ్ దేవి మఠం సహకారంతో విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార్ విభాగ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మఠం సభ్యులు బ్రహ్మచారి గురు ప్రసాద్, షణ్ముకం, శేఖర్, విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార్ విభాగ్ జిల్లా కన్వీనర్ గుగులోతు జైల్ సింగ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మిర్యాల పార్వతమ్మ, గోవింద రెడ్డి, చిరంజీవి, ఉపేందర్, శిగ సరిత, సుశీల, పద్మ, కాంతమ్మ, విజయ, రాములు పాల్గొన్నారు.

మహిళలపై దాడులను అరికట్టడంలో విఫలం

ఆత్మకూర్ (ఎస్) : రాష్ట్రంలో, దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని పీఓడబ్ల్యూ ప్రధాన కార్యదర్శి కె.నర్సమ్మ అన్నారు. మార్చి 8న జరిగే అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం సందర్భంగా శనివారం మండల పరిధిలోని పాతసూర్యాపేటలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సమాజంలో మానవతా విలువలు దిగజారి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లింగ వివక్ష కొనసాగుతూనే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ ఉపేంద్ర, మరియమ్మ, మమత, పున్నమ్మ, రేవతి, నాగమ్మ, రేణుక, బుచ్చివమ్మ, మంగమ్మ, సుగుణమ్మ, సంధ్యమహేశ్వరి, పరిపూర్ణ, రామనర్సమ్మ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : సమాజంలో మహిళలకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించే బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలని ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు గంటా కావ్య కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం దిర్శనపల్లి గ్రామంలో నిర్వహించిన మహిళా సదస్సులో పాల్గొని మాట్లాడారు. మహిళలపై రోజురోజుకూ హింసలు పెరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ప్రసార సాధనాల ద్వారా మహిళలను కించపరుస్తూ ప్రసారాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆమె విమర్శించారు. స్త్రీ, పురుషుల సమానత్వం కోసం మహిళలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకులు కళమ్మ, నాగమణి, రాధిక, శిరీష, శ్రీలత, నాగమ్మ, పద్మ పాల్గొన్నారు.



నూతనకల్ : దిర్శనపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న పీఓడబ్ల్యూ నాయకులు

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని నశీంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. కలెక్టర్‌గా బి.రాఘవి, డీఈఓగా పి.శ్రీజ, ఎంపీడీఓగా బి.అక్షయ, ఎంఈఓగా ఆర్.కార్తీక, సర్పంచ్‌గా డి.అను, ఎస్ఎంసీ చైర్మన్‌గా డి.అంజలి, ప్రధానోపాధ్యాయురాలుగా బి.అనూష విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ములకలపల్లి రవి, ఎస్ఎంసీ చైర్మన్ సాకాని సువర్ణ, హెచ్ఎం ఎమేలియా, ఉపాధ్యాయులు హైమావతి, బి శోభ, రఘుపతి, జి వెంకటయ్య, ఏ.సుధీర్ కుమార్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని త్రివేణి హైస్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అస్రాపర్వీనా, ఉపాధ్యాయులు నాగేశ్వరి, విజయ్‌కుమార్, పరమేశ్వర్, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీబాయి, శారద పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : నశీంపేట పాఠశాలలో స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

చివ్వెంల : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.


పెన్‌పహాడ్: మండల పరిధిలోని చీదెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులు, ప్రజాప్రతినిధుల వేషధారణల్లో అలరించారు. ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వస్రాం, ఉపాధ్యాయులు జమాలుద్దీన్, రవికుమార్, నాగరాజు, మంజూరు, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.




సూర్యాపేట టౌన్ : త్రివేణి హైస్కూల్‌లో..

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్ల ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

నాగారం : ఫణిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ప్రజాప్రతినిధుల, అధికారుల వేషధారణలో అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.నారాయణ, ఉపాధ్యాయులు రమేష్, హేమమాలిని, మధుసూదన్‌రెడ్డి, కృష్ణమూర్తి, నళిని పాల్గొన్నారు.



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..



తుంగతుర్తి : కొత్తగూడెం పాఠశాలలో..



పెన్‌పహాడ్ : చీదెళ్ల పాఠశాలలో..



మద్దిరాల : గోరెంట్లలోని పాఠశాలలో..



నాగారం : ఫణిగిరి జెడ్పీహెచ్ఎస్‌లో..

సంక్షిప్తంగా..

ప్రైవేట్ పాఠశాలలపై పర్యవేక్షణ కరువు

తిరుమలగిరి : మండలంలో ప్రైవేట్ పాఠశాలలపై విద్యాధికారుల పర్యవేక్షణ కొరవడిందని ఎస్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ అన్నారు. శనివారం మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజుల కోసం విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఫీజుల కోసం విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల అమర్యాదగా మాట్లాడుతున్నారని అన్నారు. దీంతో ఎస్ఐ శివకుమార్ అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు యాక సోములు, ఎస్ఎస్‌యూఐ జిల్లా నాయకులు నరేష్, సంతోష్, గణేష్, రశీద్, యశ్వంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లపల్లికి చేరిన అధికారుల బృందం

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామానికి శనివారం యువ అధికారుల బృందం చేరుకుంది. ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్, ఇండియన్ ఎకానమి సర్వీస్‌లలో హైదరాబాద్‌లోని హెచ్ఆర్‌డీలో శిక్షణ పొందుతున్న ఐదుగురు అధికారులు శిక్షణ నిమిత్తం గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అధికారులకు మండల రెవెన్యూ అధికారి రమణారెడ్డి, ఎంపీడీఓ ఉమేష్‌చారి, పంచాయతీ అధికారి మారయ్య స్వాగతం పలికారు.

సద్వినియోగం చేసుకోవాలి

భానుపురి : ప్రభుత్వం రాయితీపై వికలాంగులకు ఇచ్చే బస్‌పాస్‌ల కోసం ఏర్పాటు చేసే క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నయీమ్ అన్నారు. శనివారం 35వ వార్డులో తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు అందించిన బస్‌పాస్‌లను అందజేశారు.

టాలెంట్ టెస్టులో బంగారు పథకం

సూర్యాపేటటౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్‌లో నిర్వహించిన హిందీ సమతా టాలెంట్ టెస్టులో జిల్లా కేంద్రానికి చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థులు మూడు బంగారు, నాలుగు సిల్వర్ పథకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ హరి శనివారం తెలిపారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

ఆత్మకూర్ (ఎస్) : పదవ తరగతి విద్యార్థులు వచ్చే వార్షిక పరీక్షల్లో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని ఎంఈఓ ధారాసింగ్ అన్నారు. నూతన ప్రశ్నాపత్రంపై శనివారం ఏపూర్ పాఠశాలలో విద్యార్థులకు చేపట్టిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, జాన్ పాషా, ఎస్ఎంసీ చైర్మన్‌ల సంఘం మండల అధ్యక్షుడు వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు

తిరుమలగిరి : ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ రమణారెడ్డి హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాపై ఫిబ్రవరి 26న సాక్షి దినపత్రికలో బిక్కేరులో బిర బిరా అనే శీర్షికన ప్రచురించిన కథనానికి వారు స్పందించారు. శనివారం అనంతారం బిక్కేరు వాగు శివారులో జేసీబీల ద్వారా గుంతలు తవ్వించారు.

ప్రభుత్వ పాఠశాల్లో చదవాలి

ఆత్మకూర్ (ఎస్) : బడిఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవాలని జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తగుళ్ల జనార్దన్ యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కందగట్ల గ్రామంలో ప్రైమరీ స్కూలును సందర్శించి మాట్లాడారు. మన ఊరు–మన బడి కార్యక్రమానికి బడ్జెట్ పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోల కర్ణాకర్ ముదిరాజ్, ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు, ఉపాధ్యాయులు మమత, చౌదరి రెడ్డి పాల్గొన్నారు.